ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

మంగళవారం, జనవరి 28, 2014

13 వ శా. స. XII – III సమావేశం, వాల్యూం -- VIII సంబరు -- 4

శక సంవత్సరం – 1935, మాఘం – 8

TUESDAY, THE 28th JANUARY, 2014

13 L.A. XII - III SESSION, VOL— VIII No. - 4

8 - Magha, 1935 - S.E.

#

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

LEGISLATURE SECRETARIAT

PUBLIC GARDENS

HYDERABAD

500 004.

ఆంధ్రప్రదేశ్ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ నాదెండ్ల మనోహర్
ఉప సభాపతి	:	శ్రీ మల్లు భట్టి విక్రమార్క
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ పి. కిష్టా రెడ్డి శ్రీ జి. వెంకట శేషు శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్
కార్యదర్శి	:	శ్రీ ఎస్. రాజ సదారామ్
ఉప కార్యదర్శులు	:	శ్రీ కె. సత్యనారాయణ రావు శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు శ్రీ వి. నరసింహాచార్యులు శ్రీమతి టి. సుశీల శ్రీ ఎం. విజయ రాజు శ్రీ వి. రమేష్ కుమార్
సహాయ కార్యదర్శులు	:	శ్రీ పి. వి. సుబ్బారెడ్డి శ్రీ టి. బి. జయచందర్ శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ శ్రీ కె. రాజ్ కుమార్ శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి శ్రీమతి ఎ. చంద్రభాగ శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి శ్రీమతి ఆర్. వనితా రాణి శ్రీ పి. నరసింహ శ్రీ బి. కమలాకర్ డా.(శ్రీమతి) వై. కామేశ్వరి శ్రీ ఇ. సంజీవ రావు శ్రీ కె. వెంటేశ్వర రావు శ్రీ డి. జగన్ మోహన్ రావు శ్రీ బి. ప్రభాకర రావు శ్రీమతి కె. భారతి శ్రీమతి డి. విజయ కుమారి
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ పి. శ్రీనివాస్

ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

అధికార నివేదిక

(13వ శాసన సభ)

(12వ సమావేశపు మూడవ సమావేశము : ఇరవైమూడవ రోజు)

మంగళవారము, జనవరి 28, 2014

సభ ఉ. గం.9.00 లకు ప్రారంభమైనది

(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

విషయ సూచిక

1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానాల అనుమతి గురించి
2. సభా కార్యక్రమము
3. సభా కార్యక్రమము

ఉ.9.00 MMS/

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

మంగళవారం, జనవరి 28, 2014.

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

సభా కార్యక్రమము

వాయిదా తీర్మానాల అనుమతి గురించి

(సభ సమావేశమైన వెంటనే కొందరు సీమాంధ్ర ప్రాంతానికి చెందిన వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ సభ్యులు సర్వశ్రీ ఎ.అమర్‌నాథ్ రెడ్డి, జి.శ్రీకాంత్ రెడ్డి, కె.శ్రీనివాసులు, శ్రీమతి యం. సుచరిత, శ్రీమతి భూమా శోభా నాగిరెడ్డి, బాలినేని శ్రీనివాసరెడ్డి కె.చెన్న కేశవ రెడ్డి తదితరులు "జై సమైక్యాంధ్ర" "సమైక్య ఆంధ్రప్రదేశ్ కోసం అసెంబ్లీలో తీర్మానం చేయాలి" 'అసెంబ్లీలో బిల్లుపై చర్చలు రాష్ట్ర విభజనకు బాటలు" అని వ్రాసి ఉన్న ప్లకార్డులు మరియు పోస్టర్స్‌ను చేతబూని నినాదాలు చేస్తూ "వెల్" దగ్గరకు చేరారు)

(అదే సమయంలో తెలుగుదేశం పార్టీ సీమాంధ్ర ప్రాంతానికి చెందిన సభ్యులు సర్వశ్రీ బల్లి దుర్గాప్రసాద్ రావు, శ్రీమతి కె.లలితకుమారి, శ్రీ పల్లె రఘునాథ రెడ్డి తదితరులు "కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష వైఖరి నశించాలి" "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచాలి" "ముసాయిదా బిల్లును తిరస్కరిస్తూ ఇచ్చిన నోటీస్ పై ఓటింగ్ జరపాలి" అని వ్రాసి ఉన్న ప్లకార్డులు మరియు పోస్టర్స్‌ను చేతబూని "వెల్" దగ్గరకు వచ్చారు అదే విధంగా తెలంగాణ ప్రాంత తెలుగుదేశం పార్టీ సభ్యులు సర్వశ్రీ ఎల్.రమణ, పి.రాములు తదితరులు "జై తెలంగాణ జై జై తెలంగాణ" అంటూ వెల్ దగ్గరకు చేరి నినాదాలు చేయసాగారు)

(అదే సమయంలో తెలంగాణ రాష్ట్ర సమితికి చెందిన సర్వశ్రీ కె.తారక రామారావు, జోగు రామన్న, గంప గోవర్ధన్, ఎన్. ఓదేలు తదితరులు "తెలంగాణ ముసాయిదా అంశంపై చర్చ జరిపి గౌరవ రాష్ట్రపతికి వెంటనే పంపించాలి" అని వ్రాసి ఉన్న ప్లకార్డ్స్ మరియు పోస్టర్స్‌ను చేతబూని "వెల్" దగ్గరకు చేరి "జై తెలంగాణ జై జై తెలంగాణ" అంటూ నినాదాలు చేయసాగారు)

(అదే సమయంలో ట్రెజరీ బెంచ్ వైపు నుంచి తెలంగాణ ప్రాంతానికి చెందిన గౌరవ మంత్రులు ఉప ముఖ్యమంత్రి శ్రీ సి.దామోదర రాజనర్సింహ, శ్రీ పొన్నాల లక్ష్మయ్య, శ్రీమతి డి.కె.అరుణ, శ్రీ బి.సారయ్య ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ గండ్ర వెంకటరమణారెడ్డి, విప్ శ్రీ ఆరెపల్లి మోహన్, విప్ శ్రీ ఇ.అనిల్‌కుమార్, సభ్యులు సర్వశ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సి.హెచ్.ప్రతాప్ రెడ్డి, కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, చిరుమర్తి లింగయ్య తదితరులు "జై తెలంగాణ జై జై తెలంగాణ" అంటూ

నినాదాలు చేయసాగారు. సీమాంధ్ర ప్రాంతానికి చెందిన సభ్యులు సర్వశ్రీ శిల్పా మోహన్ రెడ్డి, లబ్బి వెంకటస్వామి తదితరులు "జై సమైక్యాంధ్ర జై జై సమైక్యాంధ్ర" అంటూ నినాదాలు చేస్తూ 'వెల్' దగ్గరకు చేరి అంతరాయం కల్గించసాగారు)

మిస్టర్ స్పీకర్: భారత రాష్ట్రపతి గారు ఒక వారం గడువు ఎందుకు పొడిగించారు? ముసాయిదా బిల్లుపైన సభలో చర్చించుకోవాడానికే వారం రోజుల గడువు ఇచ్చారు. మీరు ఈ విధంగా సభా సమయాన్ని వృధా చేసుకుంటే ఎవరికీ ఉపయోగముండదు. Please go back to your seats.

(పోడియం దగ్గర "జై సమైక్యాంధ్ర జై జై సమైక్యాంధ్ర" "జై తెలంగాణ జై జై తెలంగాణ" అంటూ పోటాపోటీగా అన్ని పార్టీలకు చెందిన సభ్యులచేత "వెల్" దగ్గర నుంచి నినాదాలు కొనసాగింపు)

(సభకు అంతరాయం)

దయచేసి సహకరించండి. Please co-operate and go back to your seats. చర్చించడానికి మీకు అవకాశం ఇచ్చినప్పుడు చర్చించండి. ఈనాటి వాయిదా తీర్మానాలు.

(అంతరాయం కొనసాగింపు)

1) సమైక్య ఆంధ్ర, తెలంగాణ ఉద్యమాల నేపధ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై చర్చను కోరుతూ శ్రీ సి.హెచ్. ప్రభాకర్ గారు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

2) రాష్ట్ర విభజన బిల్లుపై సభ్యుల అభిప్రాయం కోరుతూ వెంటనే ఓటింగ్ నిర్వహించుట గురించి శ్రీమతి వై.ఎస్.విజయమ్మ గారు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

దయచేసి మీ స్థానాకు వెళ్లి కూర్చోండి. సభ్యులందరికీ నేను విజ్ఞప్తి చేస్తున్నాను. భారత రాష్ట్రపతి గారు బిల్లుపై సభలో చర్చ జరిగేందుకుగాను వారం రోజుల గడువు పెంచారు. చర్చలో సభ్యులందరూ పాల్గొనాలని కోరడం జరిగింది. సభ సజావుగా జరిగేందుకు గాను మీరందరూ సహకరించి చర్చలో పాల్గొనండి. సభా సమయాన్ని ఈ విధంగా వృధా చేసుకోవద్దండి.

(అన్ని పార్టీలకు చెందిన తెలంగాణ ప్రాంత సభ్యులు "వెల్"లో నిలబడి "సి.యం. డౌన్ డౌన్"అంటూ నినాదాలు కొనసాగించారు)

Please do not raise slogans in this House. దయచేసి కూర్చోండి. చర్చలో పాల్గొనండి. మీరు లేవనెత్తాల్సిన అంశాలన్నీ చర్చలో పాల్గొని మాట్లాడండి. It is not correct. Please show some restraint. Please call back your Members. I urge the Members to please show some restraint.

(అంతరాయం కొనసాగింపు)

మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. మీరంతా చర్చలో పాల్గొనండి. చర్చలో పాల్గొని మీ ఆవేదనంతా వెలిబుచ్చండి. ఎందుకు సభను ఈ విధంగా అడ్డుకుంటున్నారు. Please go back to your seats. This is not the way. I request all the Floor Leaders to please call back Their Members. దయచేసి సహకరించండి.

The House adjourned for One Hour.

(The House then adjourned for One Hour at 9.06 a.m.)

(విరామానంతరం సభ గం.10.43ని.లకు తిరిగి సమావేశమైనది.
గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

***

సభా కార్యక్రమము

(ఈ సందర్భంలో ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ గండ్ర వెంకటరమణారెడ్డి, మరియు కొంత మంది తెలంగాణ ప్రాంత కాంగ్రెస్ పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి "జై తెలంగాణ" "జై తెలంగాణ" అంటూ నినాదాలు చేశారు.)

(ఈ సందర్భంలో సీమాంధ్ర ప్రాంతపు తెలుగుదేశం పార్టీ సభ్యులు "బిల్లును తిరస్కరిస్తూ ఇచ్చిన నోటీసుపై వోటింగ్ చేపట్టాలి" అని రాసిఉన్న ప్లకార్డులను చేతపట్టుకొని పోడియం వద్దకు వచ్చి " జై సమైక్యాంధ్ర" "జై సమైక్యాంధ్ర" అంటూ నినాదాలు చేయసాగారు.)

(ఈ సందర్భంలో వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ సభ్యులు "అసెంబ్లీ బిల్లుపై చర్చలు రాష్ట్ర విభజనకు బాటలు" "మన ఆంధ్రప్రదేశ్‌ను సమైక్యంగానే ఉంచుదాం" రాష్ట్ర విభజన బిల్లుపై ఓటింగ్ జరపాలి, " We Demand Voting on the Telangana Bill " అని రాసిఉన్న ప్లకార్డులను చేతపట్టుకొని పోడియం వద్దకు వచ్చి "జై సమైక్యాంధ్ర" "జై సమైక్యాంధ్ర" అని నినాదాలు చేశారు.)

(అదే సమయంలో తెలంగాణ రాష్ట్ర సమితికి చెందిన సభ్యులు శ్రీ కె.తారక రామారావు, శ్రీ గంప గోవర్ధన్, మరికొంతమంది సభ్యులు "తెలంగాణ ముసాయిదా అంశంపై చర్చ జరిపి గౌరవ రాష్ట్రపతికి వెంటనే పంపించాలి" అని వ్రాసి ఉన్న ప్లకార్డ్స్ మరియు పోస్టర్స్‌ను చేతబూని "వెల్" దగ్గరకు చేరి "జై తెలంగాణ, జై జై తెలంగాణ" అంటూ నినాదాలు చేయసాగారు)

DEPUTY SPEAKER: Please coopertate. Please go back your seats.

(Interruptions)

Please resume your seats.

(Interruptions)

Please cooperate. Please go back your seats.

(Interruptions)

The House is adjourned for one hour.

(At 10.45 am. the house was adjourned for one hour.)

***

(విరామానంతరం సభ తిరిగి మధ్యాహ్నం 2.01 గంటలకు సమావేశమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

సభా కార్యక్రమము

(సమావేశమైన వెంటనే అధికార పక్షమైన కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు తెలంగాణా ప్రాంత మంత్రులు మరియు సభ్యులు పోడియం వద్దకు చేరి "జై తెలంగాణా" అంటూ సీమాంధ్ర ప్రాంత మంత్రులు మరియు సభ్యులు "జై సమైక్యాంధ్ర" అంటూ నినాదాలు చేయసాగారు)

(అదే సమయంలో తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు సీమాంధ్ర సభ్యులు "బిల్లును తిరస్కరిస్తూ ఇచ్చిన నోటీసుపై ఓటింగ్ చేపట్టాలి" అని రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ పోడియం వద్దకు చేరి "జై సమైక్యాంధ్ర" "నై తెలంగాణా" అంటూ, తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు తెలంగాణా సభ్యులు "జై తెలంగాణా" అంటూ నినాదాలు చేయసాగారు)

(అదే సమయంలో తెలంగాణా రాష్ట్ర సమితికి చెందిన సభ్యులు శ్రీ టి.హరీష్ రావు మరి కొంతమంది సభ్యులు పోడియం వద్దకు చేరి "జై తెలంగాణా" అంటూ, "ముఖ్యమంత్రి గారు ఇచ్చిన తీర్మానాన్ని తిరస్కరించాలి" అని నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ : దయచేసి మీరు గౌరవ రాష్ట్రపతి గారు పొడిగించిన సమయాన్ని ఉపయోగించుకోండి, సభలో మాట్లాడే అవకాశాన్ని మీరు పోగొట్టుకోకుండా చర్చలో పాల్గొనండి.

(అంతరాయం)

Please co-operate. Please go back to your seats.

(అంతరాయం)

సభ్యులందురు సహకరించండి, సమయాన్ని వృధా చేసుకోకుండా దయచేసి చర్చలో పాల్గొనండి.

("కేబినెట్ సమావేశం పెట్టకుండా ముఖ్యమంత్రి గారు ఏకపక్షంగా ఇచ్చిన తీర్మానాన్ని తిరస్కరించి సభ జరపండి" అని తెలంగాణా రాష్ట్ర సమితికి చెందిన సభ్యులు శ్రీ టి. హరీష్ రావు స్పీకరు గారిని కోరారు)

దయచేసి చర్చలో పాల్గొనండి.

(అంతరాయం)

I request all the Floor Leaders to attend the Business Advisory Committee meeting at 2.30 pm.

The House is adjourned to meet again at 9.00 am tomorrow.

(The House then adjourned at 2.04pm)

(The House then adjourned at 2.04pm to meet again at 9.00am tomorrow i.e., Wednesday, the 29th day of January, 2014.)